

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

శనివారం 3 మే 2025

పేజీలు 8

# అడవి "దున్నలు"




అడ్డదిడ్డంగా పంటలను నాశనం చేసే అడవి దున్నలను గుర్తుకుతెచ్చేలా ఉన్న ఈ చిత్రాలు చిట్వేలి మండలంలోని సిద్దారెడ్డిపల్లె వద్దనున్న అటవీ ప్రాంతంలోనివి. రైతన్నల ముసుగులో వ్యవసాయం పేరిట అడవిలో దూరిన "దున్నలు" హైకోర్టు కళ్లకు గంతలు కట్టి అటవీ భూములను కబ్జా చేయడానికి పెద్ద స్కెచ్ వేశాయి. రెవెన్యూ అధికారులను లోబర్చుకుని అడవిలోని భారీ వృక్షాలను జేసీబీలతో పెకలించి వేశాయి.

- సాగు పేరిట అటవీ భూముల ఆక్రమణ
- హైకోర్టు కళ్లకు గంతలు
- పంట నూర్పిళ్ల పేరిట భారీ వృక్షాల పెకలింపు
- కబ్జాదారులతో కుమ్మక్కైన రెవెన్యూఅధికారులు
- ఫారెస్ట్ ఆఫీసర్లు అభ్యంతరం చెప్పినా అడవిలో రాక్షస రాజ్యానికి రాచబాట వేసిన వైనం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** పెద్దపెద్ద మాయలు చూసి ఉంటాము కానీ చిట్వేలి మండలంలో అటవీ శాఖకు హక్కుగా ఉన్న భూములను కాజేసేందుకు కొందరు వ్యక్తులు చేసిన మాయ చూస్తే అవాక్కవాల్సిందే. రికార్డులలో అడవి అని ఉన్న భూమిని స్వాహా చేసేందుకు ప్రయత్నించడం, అందుకు అటవీశాఖ అధికారులు అడ్డుకోవడంతో ఎలాగైనా ఆ భూమిని కాజేయాలని ఆలోచనతో ఏకంగా హైకోర్టు కళ్ళకే గంతలు కట్టడం చూస్తుంటే కబ్జాదారులు ఏ విధంగా తమ మెదడుకు పని పెడుతున్నారో ఇట్టే అర్థమవుతుంది. ఇక్కడ జరిగిన వ్యవహారం చూస్తుంటే అత్యున్నత న్యాయస్థానాన్నీ బురిడీ కొట్టించి వీరికి అనుకూలంగా ఆర్డర్ తెప్పించుకున్నారంటే మరి దీని వెనక వీరికి సహకరించిన అధికారులు ఎంత మేక్కైసారో ఇట్టే అర్థమవుతుంది. రికార్డుల్లో అడవి అనీ ఉన్న భూమిని కాజేసేందుకు ఏకంగా జెసిబి లతో చదును చేయడం, అడ్డుకున్న అధికారులను బెదిరించడం, రెవిన్యూ అధికారుల సహకారం పుష్కలంగా ఉండడంతో హైకోర్టు ను కూడా వీరి నాటకాలు, మాయలతో బురిడీ కొట్టించడంతో అవాక్కవ్వడం అటవీశాఖ అధికారుల వంతైంది. **అసలు ఏం జరిగిందంటే**

చిట్వేలు మండలం సిద్ధారెడ్డిపల్లి సమీపంలో రవీందర్ రికార్డులో అడవి అని ఉన్న భూములలో వారి భారీ వృక్షాలను తొలగించి చదును చేసేందుకు ప్రయత్నించారు. అయితే అధికారుల అడ్డుకోవడంతో కొత్త ఎత్తుగడవేసి తాము ఆ భూముల్లో వ్యవసాయం చేస్తున్నామని, పట్టాలకు దరఖాస్తు చేసుకుందామని, తమ పంటలు నాశనం కాకుండా ఆర్డర్ ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. మరి ఇందుకు హైకోర్టుకి పక్కా సమాచారం అందించాల్సిన రెవిన్యూ అధికారులు కబ్జాదారులకు అన్ని విధాన సహకరించడంతో కోర్టు కూడా వారి పంటలు నాశనం కాకుండా

మిగతా 2లో



## కూర కాయల ముసుగులో ఎర్రచందనం అక్రమ రవాణా

- వాహనాన్ని ఆపకుండా వెళ్లిన డీసీఎం డ్రైవర్
- వెంటాడి వాహనాన్ని పట్టివేత



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్:** రాజంపేట అటవీ ప్రాంతం కడప చెన్నై రహదారి లో శుక్రవారం తెల్లవారుజామున కొంతమంది స్మగ్లర్లు డీసీఎం వాహనంలో ఎర్రచందనం నింపుకొని ఎవరికి అనుమానం లేకుండా కాలీఫ్లవర్ క్యాబేజీ ఫ్రూట్స్ మూటలను ఏర్పాటు చేసుకొని ఒంటిమిట్ట అటవీ ప్రాంతం నుండి భాకరాపేట మీదుగా కడపకు తరలిస్తుండగా సమాచారం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు అప్రమత్తమై డీసీఎం వాహనాన్ని భాకరాపేట చెక్పోస్ట్ వద్ద ఆపేందుకు ప్రయత్నిస్తుండగా డ్రైవర్ అతివేగంగా వెళ్లడం జరిగింది లారీని వెంబడించి జేయంజే కాలేజీ వద్ద వాహనాన్ని పట్టుకున్నారు అప్పటికే వాహనంలో ఉన్న డ్రైవరు తో సహా స్మగ్లర్ పరారీ అయ్యారు అనంతరం పట్టుబడ్డ డీసీఎం వాహనాన్ని ఒంటిమిట్ట అటవీశాఖ అధికారులు అటవీ శాఖ కార్యాలయానికి తీసుకొచ్చి వాటిలో ఉన్న దాదాపు 84 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని ఎర్రచందనం అక్రమ రవాణాకు కారకులు ఎవరు అనే విషయంపై అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నట్టు సమాచారం.



## దర్జాగా కబ్జా...

## ఫుట్ పాత్‌ను కూడా వదలని దుకాణదారులు...?



**ములకలచెరువు,మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రం లో జాతీయ రహదారికి ఇరు వైపులా పాదాచారుల కొరకు వేసిన ఫుట్ పాత్ ను దుకాణదారులు దర్జాగా కబ్జా చేసి బంకులు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. రహదారికి ఇరు వైపులా ఉన్న ఫుట్ పాత్ పై రాత్రి వేళల్లో బంకులు ఏర్పాటు చేస్తున్నా అధికారులు పట్టించు కోలేదని పలువురు వాపోతున్నారు. ఫుట్ పాత్ కు ఆనుకుని రోడ్డుపై

మిగతా 2లో

## భారీ దోపిడీలకు పాల్పడిన నిందితుల అరెస్టు

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** బంగారు వస్తువుల వరుసగా చోరీ చేసిన నేరస్తులను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ ఎస్పీ ఇ.జి.అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి పర్యవేక్షణలో మరియు మదనపల్లె సబ్-డివిజినల్ అధికారి ఎస్.మహేంద్ర ఆధ్వర్యంలో మదనపల్లె రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ.సత్యనారాయణకి రాబడిన ఖచ్చితమైన

మిగతా 2లో



- గత నెల కాలంలో రెండిళ్లలో బంగారం చోరీ
- ఐదుగురు ముద్దాయిలు అరెస్ట్ : రూ.75 లక్షలు స్వాధీనం
- నిందితులలో ముగ్గురు పాత నేరస్థులే
- వివరాలు వెల్లడించిన జిల్లా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి

# దర్గాగా కబ్జా... ఫుట్ పాత్‌ను కూడా వదలని దుకాణదారులు...?

బస్సులు, కార్లు, ఆటోలు ఆపడంతో పాదాచారులు రోడ్డుపై వెళ్తూ నిత్యం ప్రమాదాలకు గురవుతున్నారు. దుకాణదారులకు అధికారులు అప్పుడప్పుడు చలానాలు రాస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ములకల చెరువు మూడు రోడ్ల కూడలిలో బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు నిత్యం రోడ్డుపై నిలబడి ఉండాల్సిన పరిస్థితి ఉంది..తల దాచుకునేందుకు వెళ్తే బంకు యజమానులు తరిమేస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రైల్వే స్టేషన్ కు వెళ్లే దారి సమీపంలో ఫుట్పాత్ ఆక్రమణకు గురి కావడంతో రోడ్డు పక్కన వెళ్తున్న వ్యక్తిని బస్సు ఢీ కొంది. ఈ ప్రమాదంలో గాయపడిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మూడు రోడ్ల కూడలిలో ఫుట్పాత్ పక్కన ఉన్న ఓ వ్యక్తిని వాహనం ఢీ కొంది. ఈ ఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఇటీవల రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న యువకుడిని వాహనం ఢీకొనడంతో గాయపడ్డాడు.

**త్వరలో సర్వే చేయిస్తాం..**

**ప్రదీప్, తహసీల్దార్, ములకలచెరువు..**

జాతీయ రహదారికి ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ ఆక్రమణపై సర్వే చేయించి చర్యలు తీసుకుంటాం.. హైవే అధికారులతో చర్చించి ఫుట్‌పాత్‌పైఏర్పాటుచేసినబంకులయాజమాన్యానికినోటీసులుఇచ్చిత్వరలో తొలగిస్తాం...



**అధికారులు చర్యలు తీసుకోవాలి... పి ముజీబ్ భాష, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్.. ములకలచెరువు...**అధికారులు స్పందించి జాతీయ రహదారికి ఇరువైపులా ఫుట్పాత్ పై ఉంచిన బంకులను తొలగిస్తే ప్రమాదాలను నివారించవచ్చు.. ఫుట్ పాత్ కు ఆనుకొని వాహనాలు ఆపడంతో పాదాచార్యులు నిత్యం రోడ్డుపై వెళ్తూ ప్రమాదాలు గురవుతున్నారు. ఇటీవల కాలంలోనే ఎంతోమంది మృత్యువాత పడ్డారు. అధికారులు కూడా చూసి చూడనట్లు వెళ్తున్నారు. మా కళ్ళ ఎదుట ఎన్నో ప్రమాదాలు జరిగాయి. **రామ్మూర్తి, హమాలి మేస్త్రి.., ములకలచెరువు**



మేము ప్రతిరోజు ఉదయం నాలుగు గంటలకు రోడ్డుపైకి వస్తాం. ఎన్నో ప్రమాదాలు చూశాం... ఫుట్పాత్ ను దుకాణదారులు ఆక్రమించడంతో పాదాచార్యులు రోడ్డుపై వెళ్తూ ఎంతోమంది ప్రమాదాల గురయ్యారు. మా కళ్ళ ఎదుట ఇటీవల కాలంలో బంగ్లా సమీపంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అధికారులు స్పందించి బంకులు తొలగిస్తే చాలా బాగుంటుందని మా అభిప్రాయం...

# అడవి "దున్నలు"






పంటలు పూర్తయ్యాక చర్యలు తీసుకోవాలని, వ్యవసాయం చేస్తుంటే నిబంధనల మేర వ్యవహరించాలని ఆర్డర్ ఇవ్వడం తో ఆ ఆర్డర్ ను చదివిన అటవీ శాఖ అధికారులకు మైండ్ బ్లాక్ అయింది. ఎందుకంటే అక్కడ వ్యవసాయమే జరగలేదు, పెద్ద పెద్ద చెట్లను కూడా ధ్వంసం చేసి గత నాలుగు నెలల నుండి అటవీ భూములను ఆక్రమించుకునేందుకు కొందరు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రతినెల అటవీ శాఖ రెవెన్యూ అధికారులు కూడా ఆ ప్రాంతానికి వెళ్లి అనేకసార్లు ఆక్రములకు అడ్డుకట్ట వేశారు. అయితే మరి ఎప్పుడు సదరు వ్యక్తులు వ్యవసాయం చేశారు, ఎప్పుడు పంటలు పెట్టారు, ఎందుకు రెవిన్యూ అధికారులు హైకోర్టుకు సరైన సమాచారం ఇవ్వలేదు, అడవి అని ఉన్న భూములు కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండా పట్టాలి ఇచ్చే అధికారం ఎవరికి లేదు. అలాంటిది ఆ ప్రదేశంలో అనేకమార్లు అటవీశాఖ అధికారులు అడ్డుకున్న మరి కబ్జాదారుల కు అనుకూలంగా వారికి సమయం ఇస్తూ పంటలు ఉన్నాయని చెబుతూ, వ్యవసాయం చేస్తున్నారని ఆర్డర్ ఇవ్వడం పట్ల రెవెన్యూ అధికారుల సహకారం స్పష్టంగా ఉందని, వారి అండదండలతో హైకోర్టును కూడా బురిడీ కొట్టించేలా సదరు వ్యక్తులు వ్యవహరించారని, రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని తప్పుడు పత్రాలతో మాయ చేశారంటే మరి వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోవాలో అని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. మరి వ్యవసాయమే లేని చోట అడవిని దున్నేసి కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు తెలియజేస్తున్నారు.

**కబ్జా చేసేందుకే సమయమా?**

తమ వ్యవసాయం చేస్తున్నామని తాము నష్టపోతామని కోర్టు ఎదుట మాయాపత్రాలను సమర్పించడం, అందుకు అప్పటి రెవిన్యూ అధికారి హైకోర్టుకు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో, వ్యవసాయాన్ని ఇబ్బంది పరచకూడదని, రైతులు నష్టపోకూడదని హైకోర్టు మంచి మనసుతో జూలై వరకు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది. అయితే అసలు వ్యవసాయమే లేని చోట ఈ రెండు నెలల సమయాన్ని ఆసరాగా చేసుకొని నిషేధిత భూములను చదును చేసి, చెట్లు నాటేందుకు, బోర్లు వేసేందుకు సదరు వ్యక్తులు పథకం సిద్ధం చేశారని పలువురు తెలియజేస్తున్నారు. మరి హైకోర్టులో వ్యవసాయం చేస్తున్నామని చెప్పిన వ్యక్తులు ఇప్పుడు ఎందుకు నిషేధిత ప్రాంతంలో చదును చేస్తున్నారు అర్థం కాని పరిస్థితి. మొత్తానికి నిషేధిత భూమిని పరులకు దార రక్తం చేసేందుకు చిట్వేలు గత ఎమ్మార్వో చేసిన సహాయం అనేకమందిని కోర్టులను ఎలా బురిడి కొట్టించాలి, కబ్జాలు ఎలా చేయాలో నేర్పించేలా ఉన్నాయని పలువురు తెలియజేస్తున్నారు. మొత్తానికి రెవెన్యూ వారి సహకారంతో అనుకున్నది చేయడానికి సదరు వ్యక్తులు వేసిన స్కెచ్ మామూలుది కాదు.

**వ్యవసాయమే లేదు, కోర్టు ఆర్డర్ ఆశ్చర్యం కలిగించింది**

చిట్వేలి మండలం సిద్ధారెడ్డి పల సమీపంలో అడవి భూములలో చదును చేస్తున్నారని సమాచారం రావడంతో అనేకమార్లు వెళ్లి అడ్డుకున్నామని, అయితే ఇటీవల కోర్ట్ ఆర్డర్లో అగ్రికల్చర్ ని అడ్డుకోవద్దని అందుకు సమయం ఇస్తున్నామని చెప్పడం చూసి ఆశ్చర్యపోయామని, అసలు అక్కడ అగ్రికల్చరే లేదని, పర్యావరణానికి ముప్పు కలిగించేలా పచ్చని చెట్లను తొలగిస్తున్నారని, మరి రెవెన్యూ అధికారులు ఎలాంటి సమాచారం ఇచ్చారో, హైకోర్టుకు ఎటువంటి ఆధారాలు సమర్పించారు తెలియదు కానీ అడవి భూములలో వ్యవసాయం లేకుండానే వ్యవసాయం ఉన్నట్లు, వారికి సమయం ఇచ్చినట్లు ఆదేశాలు జారీ కావడం చూస్తుంటే ఆశ్చర్యం కలుగుతుందని అటవీ శాఖ అధికారులు తెలియజేశారు.








# శ్రీ గంగమ్మ తల్లి నిమర్జన కార్యక్రమంలో సతీసమేతంగా బత్యాల



**రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు పట్టణంలో శ్రీ గంగమ్మ తల్లి జాతర శుక్రవారం నాడు చివరి రోజు నిమర్జనం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు సతీ సమేతంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి చల్లని దీవెనలతోకోడూరుప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రశాంతంగా జాతర ముగిసింది అని అమ్మవారి జాతరకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత యనమల భాస్కర్ ఇంకా పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# భారీ దోపిడీలకు పాల్పడిన నిందితుల అరెస్టు

సమాచారం మేరకు సీసీఎస్ సీఐ ఎం.చంద్రశేఖర్,ముదివేడు యస్ఐ పి.దిలీప్ కుమార్ సిబ్బంది కలిసి గురువారం ఉదయం 11 గంటలకు కురబలకోట మండలం,సీటీయం-అంగళ్లు రోడ్డు,కనసానివారిపల్లె బస్సు స్టాప్ వద్దకు వెళ్ళగా,ఐదుగురు నిలబడుకొని ఉండి,పోలీసుసులను చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వారిని పోలీసు సిబ్బంది సహకారంతో పట్టుకొని విచారించగా వారు స్వయంగా ఏప్రిల్ 25,2025వ తేదిన జరిగిన కురబలకోట ఇంటి దొంగతనము అంగీకరించి వారి నేరము ఒప్పుదల ప్రకారం వారి వద్ద నుండి సుమారు 835 గ్రాముల బంగారు వస్తువులను,నేరానికి ఉపయోగించిన రెండు ఆక్సా బ్లేడులు మరియు బాత్ రూమ్ కు ఉండిన కిటికీ ఐరన్ గ్రిల్స్ ను స్వాధీనము చేసుకొని ఐదు మంది వ్యక్తులను అరెస్ట్ చేయడం జరిగింది.ఏ1 పాలగిరి అమీర్ సుహేల్ (26),ఏ2 పాలగిరి సమీర్ అహమ్మద్ (22),ఏ3 కన్నెమడుగు కిషోర్ (29) ఇతనిపై కురబలకోట నందు బంగారు వస్తువులను దొంగలించిన కేసు ముదివేడు పోలీస్ స్టేషనులో కలదు.ఏ4 మొగసాల తిరుమలేష్ (27) ఇతనిపైన మదనపల్లె సెబ్ పోలీస్ స్టేషన్ నందు ఎక్సైజ్ కేసు కలదు.ఏ5 టేకులపాలెం అరుణ్ కుమార్ (27) ఇతనిపైన మదనపల్లె సెబ్ పోలీస్ స్టేషన్ నందు ఎక్సైజ్ కేసు,ముదివేడు పోలీస్ స్టేషనులో మర్డర్ కేసు,కర్ణాటక రాష్ట్రము రాయల్పాడు పోలీస్ స్టేషనులో లిక్కర్ కేసుతోపాటు ముదివేడు పోలీస్ స్టేషనులో సస్పెక్ట్ షీట్ కలదన్నారు.నిందితుల వద్ద నుండి దాదాపు 743 గ్రాములు,దీని విలువ దాదాపు రూ.67,50,000/-హాక్సా బ్లేడ్లు -02కిటికీ ఇనుప గ్రిల్,ముత్తూట్ ఫిన్‌కార్ప్ బంగారు రసీదు కాపీ,పై వస్తువులను పైన తెలిపిన ఐదు మంది వ్యక్తుల వద్ద స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు.అలాగే సుమారు 92 గ్రాములు, సుమారు రూ.7,50,000/- సదరు బంగారు వస్తువులను ఏ3 ముద్దాయి అయిన కన్నెమడుగు కిషోర్ వద్ద స్వాదీనము చేసుకోవడమైం దన్నారు.మొత్తం సుమారు రూ.75,00,000/- విలువ గల సుమారు 835 గ్రాముల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకోవడమైం దన్నారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ ఈ ముద్దాయిలు అందరూ చిన్న వయస్సులోనే విలాసవంతమైన జీవితానికి మరియు క్రికెట్ బెట్టింగుకు అలవాటు పడి డబ్బుల కోసం నేరాలను చేస్తున్నారు.తల్లిదండ్రులు వారి పిల్లలపై అనునిత్యం దృష్టిసారించాలన్నారు.క్రికెట్ బెట్టింగ్ మరియు ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై నిరంతరం పోలీసుల నిఘా పెట్టడం జరిగిందన్నారు.దొంగతనాలను నివారించేందుకు విజిబుల్ పోలీసింగ్ మరియు పోలీస్ పెట్రోలింగులను పెంచడం జరిగింది.ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అన్ని చర్యలు తీసుకొంటామని తెలియచేస్తూ ఎవరైనా బెట్టింగులకు పాల్పడితే వెంటనే ఆ సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని ఆయన ప్రజలకు సూచించారు.ఈ కేసులను ఛేదించడంలో తీవ్రంగా శ్రమించి,చాకచక్యంగా ముద్దాయిలను పట్టుకున్నందుకు పోలీసు అధికారులను,సిబ్బందిని జిల్లా అదనపు ఎస్పి అభినందించారు..

# చిట్టి అన్నవరంలో ఘనంగా శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి

– బ్రాహ్మణ వటువులకు సామూహిక ధర్మోపనయనములు



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లి మండలం,చిప్పిలి గ్రామం చిట్టి అన్నవరంలో వెలసిన త్రిమూర్త్యాత్మక శ్రీ అనంత లక్ష్మీ సమేత శ్రీ సత్య నారాయణ స్వామి దేవాలయం ప్రాంగణం నందు జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్యుల రామానుజుల వారి జయంతి సందర్భంగా బ్రాహ్మణ వటువులకు సామూహిక ధర్మోపనయనముల కార్యక్రమం జరిగింది. శుక్రవారం బ్రాహ్మణ వటువులకు సామూహిక ధర్మోపనయనములను శ్రీ శంకర బ్రాహ్మణ సేవా సహకార సమితి,కురవంక మరియు శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నలుగురు బ్రాహ్మణ వటువులకుఉపనయనకార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమంలో అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య పూర్వ అధ్యక్షుడు మునిగోటి శ్రీనివాస శర్మ,శ్రీవేదమాతగాయత్రీదేవీస్వరూపమైన యజ్ఞోపవీతముల ప్రాశస్త్యం గురించిఅందరికీవివరించారు. పుట్టుకతోబ్రాహ్మణజన్మనెత్తినా ఉపనయన సంస్కారంతో ద్విజుడు (రెండవ జన్మ)గా వటువు అవుతాడనీ, అనునిత్యం అనుష్ఠానం,త్రికాల సంధ్యలలో సంధ్యావం దనం తప్పకుండా చేయాలని మునిగోటి శ్రీనివాస శర్మ నూతన వటువులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శంకర బ్రాహ్మణ సంఘ అధ్యక్షుడు కోదండ రామయ్య,ప్రధాన కార్యదర్శి మురారి రఘునందన రావు,శ్రీ సత్యనారాయణస్వామి ఆలయ వ్యవస్థాపక ముఖ్యసభ్యుడు, ఆలయ ధర్మకర్త మునిగోటి శ్రీనివాస శర్మ,మహే శ్వరుల శివశ ంకర్,అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షుడు అక్షిం తల కుమార స్వామి,గొల్లా పిన్ని ప్రకాష్, ఎ.శివకుమార్, వీ.కే. నరసిం హా చార్యులు,మహిళా సంఘంసభ్యులుపాల్గొన్నారు. కాగా హైదరా బాదుకు చెందిన డా.వివేక చూడామణిశిష్యురాలైనచిరంజీవిరాఘవపూడి స్కంద హాసిని (మురారి రఘునందన రావు దౌహిత్రురాల)చే కూచిపూడి నృత్య ప్రదర్శనం జరిగింది. అనంతరం అందరికీ తీర్థప్రసాద వినియోగం చేశారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించి, మోసాలను కాపాడండి

ఆంధ్ర వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఎం జయరామయ్య

**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్ :** ఓబులవారిపల్లె మండలం మంగంపేట గ్రామంలో ఉపాధి హామీ పనుల పరిశీలిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చట్టం స్ఫూర్తికి విరుద్ధంగా ఇతర రంగాలకు నిధులు మళ్లించకుండా పక్కాగా అమలు జరపాలి ప్రతి ఉపాధి కూలీకి రోజుకి 7వందల రూపాయలు 2 వందల రోజులు పని దినాలు కల్పించాలని ఉపాధి భృతి ప్రతికూలికి ఏడాదికి 12 వేలు అందించాలని కోరారు. ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించి వలసలను ఆపి ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయరాదు మెటీరియల్స్ కాంపోనెంట్ పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. ఉపాధి హామీ యంత్రాలను కాంట్రాక్టర్లను నిషేధించి వంద రోజులు పూర్తి చేసుకున్న ప్రతి గ్రూపునకు పథకంలో ఉపాధి కూలీ పనిముట్లు ఇవ్వాలి. పని ప్రదేశాల్లో కిట్లు మెడికల్ కీట్లు త్రాగునీరు అందుబాటులో ఉంచాలి. ఎండాకాలంలో మజ్జిగ సరిపడా చేయాలి. రెండు కోట్ల పని విధానం తీసివేయాలి సమర్ అలివేసిన పునర్దించాలి మెట్ల వ్యవస్థ తీసుకువచ్చి వారి గుర్తింపు కార్డులు అందజేసే రోజుకు ఐదు రూపాయలు పారితోషకం ఇచ్చి పని ప్రదేశాల్లో ప్రమాదాలలో మరణిస్తే 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియాఅందించాలి. వడదెబ్బ గాయాలు పాలైతే మెరుగైన ఆరోగ్య సేవలు అందించి కోలుకునే వరకు ఉపాధి వేతనాలు ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మండలం వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కే వెంకటరమణ సంగం మండల నాయకులు కటారి గోపాల్ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.




# ఏఎన్ఎంలకు డిజిటల్ బీపీ యంత్రాల ఎంపీడీవో ,మెడికల్ ఆఫీసర్ చేతుల మీదుగా పంపిణ

– యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** బి.కొత్తకోట,పెద్దతిప్పసముద్రం మండలాలలో పనిచేస్తున్న సహాయక నర్సు మిడ్వైఫ్స్ (ఏఎన్ఎం)లకు జిటల్ బ్లడ్ ప్రెజర్ (బీపీ) యంత్రాలను పీటీఎం ప్రభుత్వ ఆసుపత్రి నందు పంపిణీ చేశారు ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు తగాది రాజశేఖర్ మాట్లాడుతూ పెద్దతిప్ప సముద్రం బి.కొత్తకోట ఏఎన్ఎంలు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పనిచేసే ముందస్తు ఆరోగ్య కార్యకర్తలు. వీరు సాధారణంగా ప్రభుత్వ ఆరోగ్య పథకాల కింద పనిచేస్తారన్నారు. డిజిటల్ బీపీ మానిటర్లను ఏఎన్ఎంలకు ఎంపీడీవో అబ్దుల్ కలాం ఆజాద్ మరియు మెడికల్ ఆఫీసర్ పురుషోత్తం నాయక్, మండల విద్యాశాఖ అధికారి గౌస్పీర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్, మండల విద్యాశాఖ అధికారి, మాట్లాడుతూ హైపర్ టెన్షన్ను తొందరగా గుర్తించడం మరియు పర్యవేక్షించడం సులభమవుతుం దన్నారు. ముఖ్యంగా గర్భవతులు,వృద్ధులు మరియు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిలో బీపిని గుర్తించడంలో సులభతరం అవుతుందన్నారు. యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ వారు అన్ని రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ,ప్రజలకు ఎటువంటి సహాయ,సహకారాలు అవసరమున్నా వారి ఫౌండేషన్ సభ్యులు ముందుంటారని అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్వైజర్స్ విజయకుమారి,రెడ్డెప్ప యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ అధ్యక్షులు రాజశేఖర్ సభ్యులు, రెడ్డిబాషా,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన మామిడి రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

టిడిపి మండల నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి



**వీరబల్లి, మేజర్ న్యూస్ :** గురువారం మండలంలో బలమైన ఈదురు గలలు వీయడంతో చేతికి వస్తుందనుకున్న మామిడి పంట రైతులు మామిడికాయలు నేలరాలి తీవ్రంగా నష్టపోయారని అదేవిధంగా అరటి రైతులు కూడా నష్టపోయారని వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని టిడిపి మండల నాయకుడు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి మండల అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఐదు సంవత్సరాల నుండి దిగుబడి సరిగా రాక అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటున్న మామిడి రైతులు గురువారం వీచిన ఈదురు గాలులకు ఉన్న కాయలు రాలిపోయి తీవ్రంగా నష్టపోయారని అలాంటి వారిని త్వరితగతన అధికారులు గుర్తించి వారికి నష్టపరిహారం అందజేయాలని తెలిపారు. అలాగే వీరబల్లి బెనిషాకు ప్రపంచ మార్కెట్లో మంచి పేరు ఉండడం వల్ల అవి మాండవ్య నది ఒడ్డు వెంబడి ఉన్న మామిడి తోటలు లో ప్రభుత్వం ఇసుక ఉచితం చేయడంతో మాండవ్య నదిలో ఉన్న ఇసుకను అనునిత్యం తరలించడంతో మాండవ్య నది చుట్టూ ఉన్న మామిడి తోటలో నీరు లేక ఎండిపోయి మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇటువంటి తరుణంలో గురువారం సాయంత్రం వీచిన గాలి వల్ల ఉన్న మామిడి కాయలు నేల రాలడం తో పాటు పలు ప్రాంతాల్లో చెట్లు కూడా విరిగిపోయాయి. ప్రభుత్వం చొరవ తీసుకుని మామిడి రైతులను ఆదుకోవాల్సినఅవసరంఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# వడ్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో కిశోర బాలికల వికాసం




**సుండుపల్లె మేజర్ న్యూస్ :** టి.సుండుపల్లి మండలం, తిమ్మసముద్రం గ్రామం, వడ్లపల్లి అంగన్వాడీ కేంద్రం నందు కిషోర బాలికల వికాసం జరిపారు. ఈ కార్యక్రమం లో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ మే 2వ తేదీ నుండి జూన్ 10వ తేదీ వరకు నిర్వహించబడును. బాలల హక్కులు, రక్షణ, ఫోక్సో చట్టం,సైబర్ నేరాలు,ఆన్లైన్లో భద్రత, విద్య యొక్క ప్రాముఖ్యత, బాల్య వివాహాల వలన జరిగే నష్టం గురించి ఇంకా పలు విషయాలు గురించి తెలియజేశారు. అలాగే మే 2వ తేదీ నుండి అన్ని మండలాల్లో, గ్రామాలలో ఈ ప్రోగ్రామ్ నిర్వహించపడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ 11-14,15-18 పిల్లలందరూ కిషోర్ బాలికలుకు సూపర్వైసర్ చెప్పిన విషయాలను మరో సారి తెలియజేసింది. అలాగే ఆ గ్రామ పెద్ద మధుసూదన్ రెడ్డి కూడా మాట్లాడుతూ పిల్లందరూ కుల మత బేధాలు లేకుండా కలిసి మెలసి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ అంగన్వాడీ ఆయా సువర్ణ, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

శనివారం
3 మే 2025

# మహిళలు సమాజంలో ఆర్థికంగా ఎదగడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం



**వాల్మీకిపురం మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఒక లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి వాల్మీకిపురం కుట్టు మిషన్ శిక్షణ శిబిరాల్ని ప్రారంభించారు.ఆయన మహిళలతో మాట్లాడుతూ 90 రోజులు శిక్షణ కార్యక్రమం ఉంటుందని రోజుకో గంట నుండి రెండు గంటల వరకు శిక్షణ తీసుకోవాలని శిక్షణ పూర్తి అయిన అనంతరం 8వేలు విలువచేసే ఉచితంగా కుట్టు మిషన్లు మహిళలకు అందజేస్తామని ఆయన తెలిపారు.పీలేరు కలికిరి మార్గమధ్యంలో గార్మెంట్ పరిశ్రమ నిర్మించాలని, అందుకు స్థలం కావాలని వారు కోరారన్నారు. రైతుల దగ్గర నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన ఏపీ ఐఐసి లేఔట్ లో స్థలం కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, ఇప్పటికే కొంతమంది మహిళలు పీలేరు కలికిరి పట్టణాల నుండి మదనపల్లికి వెళ్ళి శిక్షణ పొందుతున్నారనిఅలా కాకుండా గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు అయితే 5000 మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.పేదరికం లేని సమాజం, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## ఉద్యోగ నియమాకాల్లో సత్తా చాటిన శ్రీ సాయి ఇంజనీరింగ్ విద్యార్థులు




**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్** : అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థుల కోసం గురువారం నాడు ప్రముఖ ఐటీ సంస్థ తపస్వి ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. ఈ ఉద్యోగ నియామకాల కార్యక్రమానికి హాజరైన సంస్థ హెచ్ ఆర్ ప్రతినిధి పావని హాజరైన విద్యార్థినీ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఐటీ రంగ నియామకాల విధివిధానాలను, రాత పరీక్ష ,గ్రూప్ డిస్కషన్, వంటి అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగించారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఐటీ రంగం ఉద్వాసన రంగాన్ని అధిగమించి తిరిగి నియామకాల జోరు అందుకుంటున్నదని వివరించారు. సంస్థ నిర్వహించిన వివిధ దశల ఎంపిక ప్రక్రియలో ఎనిమిది మంది విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ ఇంజనీర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన వారికి 2.1 లక్షల వార్షిక వేతనం అందుతుందని తెలియజేశారు. కళాశాలలో ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని పోటీ పరీక్షల ప్రతిభ కనపరచడానికి అవసరమగు అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్ ,రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్ ,వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు అభినందించారు.

## జీవనోపాధుల సేవా కేంద్రం రైతులకు ఎంతో ఉపయోగం

– జిల్లా జీవనోపాధుల ప్రాజెక్ట్ మేనేజర్ గంగార్జున



**వీరబల్లి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం జీవనోపాధుల సేవా కేంద్రం రైతులకు ఉపయోగమని జిల్లా జీవనోపాధుల ప్రాజెక్ట్ మేనేజర్ గంగార్జున తెలిపారు.శుక్రవారం నాడు మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయ సముదాయంలో జీవనోపాధుల సేవాకేంద్రం మండల వ్యవసాయ ఉత్పత్తుల సమాఖ్య అధ్యక్షుడు రాచన్న ప్రారంభించారు.మండలంలోని సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా పలు విధాల జీవనోపాధుల కల్పించడం ద్వారా ఆదాయం పెంపొందించడమే లక్ష్య మన్నారు.మొదటి విడతలో వీరబల్లి,సోమవరం గ్రామంలోని 300 కుటుంబాలను సమీకృత వ్యవసాయ పద్ధతులపై కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్స్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ యం.పి.డి.ఓ. రామచంద్రారెడ్డి,ఏపియం లు ఖాదర్ వలి,రమేష్ బాబు,వెంకటరమణ,సీసీలు గంగాధర,సుధాకర్, నాగేంద్ర, ఐ.ఎఫ్. సీ. మండల యాంకర్ పర్సన్ అనిత,సీఆర్పీలు జ్యోతి,అనురాధ,రెడ్డెమ్మ,రైతు మిత్ర జనమే జయుడు, బి.ఓ.డి.సభ్యులు,ఉపాధి హామీ టి.ఏ. శివప్రసాద్ రెడ్డి, పాల్గొన్నారు.



# రక్తదానం చెయ్యడం ప్రతి ఒక్కరి బాధ్యత

డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్** : నిన్న రాత్రి అన్నమయ్య జిల్లా రాయచోటి ప్రక్కన కలకడ బాటవారి పల్లె కు చెందిన సునీత అనే గర్భిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రి నందు అత్యవసర సమయం లో (0+) రక్తం అత్యవసరమని పేషెంట్ వారు హెల్పింగ్ హాండ్స్ బ్లడ్ ఆర్గనైజషన్ చైర్మన్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ ని సంప్రదించగా షైక్ మామా అనే యువకుడు చేత శ్రీ దీప బ్లడ్ బ్యాంక్ నందు(0+) రక్తదానం చేయించడం జరిగింది.ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ మాట్లాడుతు రోగ నివారణ గమ్యంగా పెట్టుకుని ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్తదానం అంటారు అన్ని దానాల్లోకెల్లా మిన్న రక్తదానం ఎందుకంటే... ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి రక్తం ఇచ్చి ప్రాణం కాపాడడం అంటే అంతకన్నా పరోపకారం ఏముంటుంది.అన్నదానం విద్యాదానం చెయ్యాలన్నా ప్రాణమున్నంతవరకే మనిషికి చేస్తాం అలాంటి ప్రాణాలను నిలబెట్టే మహోత్తర దానం రక్తదానం. రక్తదానం సేవ మాత్రమే కాదు ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలి సమయానికి రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు అలాంటి ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే మానవత్వమే మీకు పాదాభివందనం చేస్తుందని తెలియజేశారు.



ఎవరికైనా అత్యవసర సమయంలో రక్తం అవసరం ఉంటే రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలి, ప్రాణాపాయ స్థితిలో రక్తదానం చేస్తేఆపదలోఉన్నవారినికాపాడుకోవచ్చుకష్టాల్లోఉన్నవారిని కాపాడుకోవడంకనీస మనిషి ధర్మం ఇది తెలుసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలిఅనితెలియజేశారు.కార్యక్రమంలో టెక్నీషియన్ ,పాల్గొన్నారు.

## పుల్లంపేటలో కిషోర్ వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం

**పుల్లంపేట, మేజర్ న్యూస్** :

పుల్లంపేట మండలంలో కిశోరీ వికాసంవేసవిశిక్షణ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బాలబాలికల మానసిక శారీరక వికాసం గురించి అదేవిధంగా వారి యొక్క భవిష్యత్తుకు సంబంధించిన అనేక రకాల విషయాల గురించి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమానికి మన పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి పుల్లంపేట మండల ఈవోపీఆర్డి ముత్తయ్య, ఎంపీ యూపీ స్కూల్ టీచర్ అశోక్, యుటిఎఫ్ నాయకుడు రమణమూర్తి , అంగన్వాడీ సెంటర్ వన్ సెంటర్ టు టీచర్స్ మరియు పుల్లంపేట టౌన్ మహిళా పోలీస్ నాగమణి హాజరవ్వడం జరిగింది.



# ఎన్నారై భూపతి రాజు సేవలు స్ఫూర్తి దాయకం



డాక్టర్ రమేష్ రాజు

**రాజంపేట, మేజర్ న్యూస్:** దాన గుణంలో అడప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ఐ యన్ సి అమెరికా, ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ భూపతి రాజు సేవలు స్ఫూర్తి దాయకమని ధాత్తత గ్రామమైన హెచ్ చెర్లోపల్లిలో గ్రామ ప్రజల సౌకర్యార్థం చేసిన ఈ ప్లాంట్ ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న బెంగళూరు కు చెందిన ప్రముఖ ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ అధ్యక్షులు డాక్టర్ రమేష్ రాజు కొనియాడారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం చెర్లో పల్లె గ్రామంలో శుక్రవారం అడప్ట్ ఎ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ఐ యన్ సి అమెరికా, ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ భూపతిరాజు ఆర్థిక సహకారంతో మినరల్ సురక్షత మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విదేశాల్లో ఉన్నా సేవా గుణంతో గ్రామాలను దత్తత తీసుకుని అందులోని ప్రజలకు విద్య,వైద్య తదితర సేవలను అందించడం అభినందనీయం అన్నారు. అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కొండూరు శరత్ కుమార్ రాజు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్య క్రమాలు తమ ప్రాంతంలో ఆడప్ట్ విలేజ్ ఫౌండషన్ రాయలసీమ ఇంచార్జ్ డాక్టర్ పి.రవి రాజు,రాజు,హెచ్ చెర్లోపల్లి గ్రామ కోఆర్డినేటర్ డి.శివరామ రాజుల ఆధ్వర్యం లో జరగడం గర్వకారణం అన్నారు. పూర్ణ కుంభ స్వాగతం పూజా కార్యక్రమాలు అనంతరం ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ అధ్యక్షులు డాక్టర్ రమేష్ రాజు రిబ్బన్ కత్తిరించి ప్లాంట్ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమాని కి చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమం లో హెటల్ గ్రాండ్ మేనేజింగడైరెక్టర్ చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు, గ్లోబల్ ఫౌండేషన్ లైసన్ ఆఫీసర్స్ కోనేటిరవిరాజు, శివరామరాజు, అంజన్ రాజు, క విశ్వనాథ్ రాజు, జయకృష్ణమ రాజు, సుబ్బరామరాజు, వెంకటయ్య నాయుడు, సురేష్ రాజు, శంకర్ రాజు, విజయరామరాజు, సుబ్బరాజు, లక్ష్మీదేవి, చంద్రరాజు, నరసింహా రాజు, బంగారాజు, రాంచంద్రరాజు, శ్యామల, అరుణ, ఇందిరమ్మ, వెంకటసుబ్బమ్మ, రుద్రనారాయణ రాజు, ప్రజలు పాల్గొన్నారు.



# కులగనన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చారిత్రాత్మకం

నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం – పోతుకుంట రమేష్ నాయుడు



**రాజంపేట,మేజర్న్యూస్ :** రాజంపేటలోని గాంధీ విగ్రహం కూడలి నందు నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ జనగణనలో భాగంగా కులగణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం చరిత్రాత్మకం. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హృద య పూర్వక ధన్యవాదములు. ప్రజాభిప్రాయం మేరకు, సామాజిక సమరసతను దృష్టిలో ఉంచుకుని జనగణనలో భాగంగా కులగణన చేయాలని నిర్ణయించడం గొప్ప నిర్ణయం. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కుల గణన పేరుతో స్వార్థపూరిత రాజకీయాలకు తెరలేపాయి. దీన్నో రాజకీయ అస్త్రంగా వాడుకుని.. ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేం దుకు ప్రయత్నించాయి. కానీ, ప్రజాప్రయోజనాలను కాపాడే విష యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చాఅధికారప్రతినిధిపట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ అధ్యక్షులు వివి రమణ, పట్టణ ఉపాధ్యక్షుడు రమణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు డాక్టర్వేణుప్రసాద్ రాజు, మండల కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు, పట్టణ కార్యదర్శి ఎన్ గిరీష్, బిజెపి పార్లమెంట్ నాయకులు తోట నగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమణ, బిజెపి నాయకులు కృష్ణ, మురళి, లక్ష్మీ రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలి

మత సామరస్యం వెల్లివిరియాలి – రాయచోటిలోని శ్రీ హజరత్ సయ్యద్ యూసుఫ్ షా ఖాదరి దర్గాలో ఉరుసు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటిపట్టణం లోని బండ్లపెంటలో వెలసిన శ్రీ శ్రీశ్రీ హజరత్ సయ్యద్ యూసుఫ్ షా ఖాదరి దర్గా ఉరుసు సంధర్భంగా శుక్రవారంమున్సిపల్చైర్మన్ ఫయాజ్ బాష, కౌన్సిలర్లు, మైనారిటీ సోదరులుతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి చాదర్ సమర్పించారు. దర్గాకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డికి దర్గా కమిటీ ఆత్మీయ స్వాగతం పలికి ఆయన చేత ప్రత్యేక ప్రార్ధ నలు నిర్వహింప చేసారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని శ్రీకాంత్ రెడ్డి ప్రార్థనలు చేశారు. మత సామరస్యం వెల్లి విరియాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో గంధము, ఉరుసు కార్యక్ర మాలను నిర్వహిస్తున్న దర్గా కమిటీని శ్రీకాంత్ రెడ్డి అభినందించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిమి హోరూన్ బాష, కౌన్సిలర్లు కొలిమి చాన్ బాష, షబ్బీర్,రియాజ్, అన్నా సలీం,ఇర్ఫాన్,సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, టెలికాం సభ్యుడు అబుజర్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ , కో ఆప్షన్ సభ్యుడు అయ్యావారు రెడ్డి, యూత్ అధ్యక్షుడు కొత్తపల్లెఇంతియాజ్, యూసుఫ్ ఖాన్,బేపారి అసద్, జమాల్ బాష, దర్గా కమిటీసభ్యులు ఇషాక్,మహబూబ్అలీ, ఫాహేద్, మహబూబ్ ఖాన్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# బాధితుల కుటుంబాలకి ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి బాసట

– బాలకృష్ణ కుటుంబానికి రూ.25 వేలు ఆర్థిక సాయం



**బి.కొత్తకోట,మేజర్న్యూస్ :** తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి మరోసారి గొప్ప మనసు చాటుకున్నారు. నగర పంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న బాలకృష్ణ ఇటీవల ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ నందు గల గంగోత్రి సరోవరంలో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మునిగిపోయి మృతి చెందిన సంగతి విధితమే. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎమ్మెల్యే బాలకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తక్షణ సహాయంగా రూ.25 వేలు అందజేసి ఓదార్చారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పట్టణంలోని బోయ వీధిలో నివాసం ఉంటున్న ప్రవీణ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయ పడ్డాడు. వారి నివాసానికి వెళ్లి ప్రవీణ్ కుమార్ ఆరోగ్యంపై ఆరా తీసి వైద్య ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధా న్యతనిస్తానన్నారు. తంబళ్లపల్లె నియో జక వర్గంలోని ప్రజలు తన కుటుంబ సభ్యు లేనన్నారు. ఎమ్మెల్యే వెంట స్థానిక వైఎస్ ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.



# మాజీ మంత్రి పెద్దిరెడ్డిని కలిసిన బి.కొత్తకోట వైకాపా నాయకులు



**బి.కొత్తకోట, మేజర్న్యూస్ :** మాజీ మంత్రి,పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డిని తంబళ్లపల్లి నియోజక వర్గం బి.కొత్తకోట మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్ నాయకులు రెడ్డీశ్వర్ రెడ్డి, రాయల్ సలీం,నాసిర్ తదితరులు తిరు పతిలోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ మంత్రి తమను ఎంతో ఆప్యాయంగా పలక రించారని తెలిపారు. రాజకీయాల్లో పెద్దిరెడ్డి కుటుంబం ప్రజలలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకు న్నద న్నారు. నిరంతరం నాయకులు, కార్యకర్తలసంక్షేమమేధ్యేయంగాపని చేయడం వారికేసాధ్యమన్నారు. అదే విధంగా కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృ తంగా తీసుకెళ్లా లని సూచిం చారన్నారు. ఇప్పటినుండే ప్రతి నాయకుడు,కార్యకర్తఒక సైనికుడిలా పనిచేసి 2029లో వైకాపా గెలుపేలక్ష్యంగా పనిచేయా లని సూచించారు. నాయకులు, కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా పెద్దిరెడ్డి కుటుంబం ముందు ఉంటుందని భరోసానిచ్చారన్నారు.

# నరసింహ స్వామిని దర్శించుకున్న పారిశ్రామికవేత్త గుండయ్య

– 10 కిలోల వెండి వితరణకు హామీ

**రాజంపేట,మేజర్న్యూస్ :** ప్రముఖ పారిశ్రామికవేత్త గల్లా గుండయ్య కుటుంబ సమేతంగా శుక్రవారం శ్రీశ్రీ భువనగిరి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ భువనగిరి లక్ష్మీనరసింహస్వామి అత్యంత మహిమాన్విత భగవంతుడని, అలాంటి అత్యంత పవిత్ర పుణ్యక్షేత్రమును దర్శించుకోవడం తన భాగ్యమని అన్నారు. స్వామివారి గర్భాలయానికి వెండి తాపడం కోసం రూ 10 లక్షలు విలువ చేసే పది కిలోల వెండిని వితరణ చేసి స్వామివారి కృపకుపాత్రుడవుతానని ఆలయ ధర్మకర్తలకు హామీ ఇచ్చారు. ధర్మకర్తలు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు గల్లా వారి కుటుం బానికి సదా ఉండాలని ఆకాంక్షించారు. గుండయ్యను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోదుగులకళావతమ్మఇంజనీరింగ్ కళాశాల అధినేతమోదుగులపెంచలయ్య,మాజీ సర్ప ంచ్ ఎం.ఎల్ నారాయణ, ఆలయ ధర్మకర్తలు కే.ఎస్ నరసింహ, ఎం.ఎల్ నరసయ్య, పూల హరిప్రసాద్, కావేరి గారి వెంకటరమణ, నామాల రాజశేఖర్, కొమ్మూరు సుబ్బ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



గల్లా గుండయ్య కుటుంబాన్ని సన్మానిస్తున్న ధర్మకర్తలు

సూర్య
www.suryaa.com
శనివారం
3 మే 2025

# విద్యార్థులు నూతన టెక్నాలజీలపై పట్టు సాధించాలి

మిట్స్ కళాశాలలో ఘనంగా డిఫెస్టా - 2కే25 - హాజరైన ఎల్.టి.ఐ మైండ్‌ట్రీ సీనియర్ డైరెక్టర్ ఆశిష్ చద్దా



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్(డేటా సైన్స్) విభాగము వారు జాతీయస్థాయిలో టెక్నికల్ సింపోసియం డిఫెస్టా - 2కే25 కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆశిష్ చద్దా,సీనియర్ డైరెక్టర్ ప్రోగ్రామ్ అండ్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ - ఎల్ టి ఐ మైండ్‌ట్రీ మరియు మనోజ్ఞ నాదెళ్ల,ప్రిన్సిపాల్ డేటా సైంటిస్ట్,ఐ పాలెట్, బెంగళూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆశిష్ చద్దా మాట్లాడుతూ విద్యార్థులు ప్రస్తుతం ఉన్న టెక్నాలజీపై స్కిల్స్ పెంచుకోవాలన్నారు. ప్రస్తుత దృశ్యంలో,కృత్రిమ మేధస్సు (ఏఐ),మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్),క్లౌడ్ కంప్యూటింగ్,సైబర్ సెక్యూరిటీ మరియు ఆటోమేషన్ వంటి కీలక ధోరణులు పరిశ్రమలు పనిచేసే మరియు ఆవిష్కరణలు చేసే విధానాన్ని పునర్నిర్మిస్తున్నాయన్నారు.డిజిటల్ పరివర్తన ఆరోగ్య సంరక్షణ,ఆర్థికం, విద్య తయారీ వంటి రంగాలలో ఐటీ స్వీకరణను వేగవంతం చేసిందని,సంస్థలు సామర్థ్యం,నిర్ణయం తీసుకోవడం కస్టమర్ అనుభవాలను మెరుగుపరచడానికి క్లౌడ్ మౌలిక సదుపాయాలు మరియు డేటా విశ్లేషణలలో ఎక్కువగా పెట్టుబడులు పెడుతున్నాయన్నారు.ఉత్పాదక ఏఐ మరియు ఆటోమేషన్ సాధనాలు వ్యాపారాలు మాన్యువల్ ప్రయత్నాన్ని తగ్గించడానికి,ఉత్పాదకతను పెంచడానికి వీలు కల్పిస్తున్నాయన్నారు.అనంతరం మనోజ్ఞ నాదెళ్ల మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక రంగంలో అత్యంత పరివర్తన కలిగించే రంగాలలో డేటా సైన్స్ ఒకటిగా అవతరించింది,డిజిటల్ పరివర్తన యుగంలో పరిశ్రమలలో కీలకపాత్ర పోషిస్తోందన్నారు. ప్రపంచం ప్రతి సెకనుకు భారీ మొత్తంలో డేటాను ఉత్పత్తి చేస్తూనే ఉన్నందున,సంస్థలు కార్యాచరణ అంతర్దృష్టులను సేకరించడానికి,కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడానికి మరియు వ్యూహాత్మక నిర్ణయాలను నడిపించడానికి డేటా సైన్స్‌పై ఎక్కువగా ఆధారపడుతున్నాయన్నారు.ప్రస్తుత ధోరణిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) డేటా సైన్స్‌లో అంతర్భాగాలుగా మారాయి,ఇవి ప్రిడిక్టివ్ అనలిటిక్స్,ఆటోమేషన్ మరియు తెలివైన నిర్ణయం తీసుకోవడానికి వీలు కల్పిస్తాయని, ఆరోగ్య సంరక్షణ మరియు ఫైనాన్స్ నుండి ఇ-కామర్స్ మరియు వ్యవసాయం వరకు డేటా ఆధారిత పరిష్కారాల ఉపయోగం సమస్యలను సంప్రదించే పరిష్కరించే విధానంలో విప్లవాత్మక మార్పులు చేస్తోందని ఆమె అన్నారు.ప్రస్తుతం డేటా ఇంజనీరింగ్,ఎం.ఎల్ యాప్స్, నైతిక (ఏఐ) మరియు రియల్-టైమ్ అనలిటిక్స్ వంటి రంగాలపై దృష్టి సారించి,నైపుణ్యం కలిగిన డేటా సైన్స్ నిపుణులకు డిమాండ్ పెరుగుతూనే ఉంది.సంస్థలు ఇప్పుడు పైథాన్,(ఆర్),(ఎస్.క్యూ.ఎల్) మరియు టేబుల్యు వంటి సాధనాలలో సాంకేతిక నైపుణ్యాన్ని కలిగి ఉండటమే కాకుండా బలమైన సమస్య పరిష్కారం మరియు డొమైన్-నిర్దిష్ట జ్ఞానాన్ని కలిగి ఉన్న ప్రతిభను కోరుకుంటున్నాయని,వీటిపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో దొంగలు పట్టపగలే చోరీ

- 25 లక్షల విలువ చేసే 250 గ్రాముల బంగారం చోరీ



**కురబలకోట, మేజర్‌న్యూస్ :** అన్నమయ్యజిల్లాలోని కురబలకోట గౌనివారి పల్లెలో దొంగలు ఓ ఇంట్లో పట్టపగలే భారీ చోరీకి పాల్పడ్డారు. బాధితుడు ముదివేడు పోలీ సులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు.. గ్రామానికి చెందిన రైతు జి. సోమశేఖర్ రెడ్డి తాళం వేసి వ్యవసాయ బోరు వద్దకు టమోటా పంట సాగు చేయడానికి కుటుంబీకులతోవెళ్ళాడు.ఇంట్లో ఎవరూలేనిది గమనించిన దొంగలు తలుపులు, బీగాలు పగలగొట్టి శుక్రవారం మధ్యాహ్నం రూ.25 లక్షలు విలువచేసే 250 గ్రాముల బంగారు నగలను దొంగలు చోరి చేశారు. ఇంటికి తాళం వేసుకొని ఊరికి సమీపంలోని వ్యవసాయ బోరు వద్దకు వెళ్లి టమాట సాగు చేస్తుండగా, దొంగలు చోరీ చేశారు.

## మామిడి రైతు ల కొంప ముంచిన ఈదురు గాలులు

ఏ మాత్రం పట్టించుకోని ఉద్యాన శాఖఅధికారులు

**వీరబల్లి,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలంలో గురువారం సాయంకాలం వీచిన ఈదురు గాలుల వల్ల పలు ప్రాంతాల్లో మామిడి, అరటి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. గత 5సంవత్సరాలుగా మామిడి రైతులు తీవ్రంగా నష్టం పోతున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. స్వయం ప్రకటిత ప్రజాప్రతినిధుల చొరవతో మాండవ్య నదిలో ఇసుక దోపిడీ తో మామిడి తోటలు తీవ్ర నీటి ఎద్దడి కారణంగా పలు ప్రాంతాల్లో మామిడి చెట్లు వాడుమొఖం పడ్డాయి. ఇటువంటి తరుణంలో గురువారం సాయంత్రం వీచిన గాలి వల్ల ఉన్న మామిడి కాయలు నేల రాలడంతో పాటు పలు ప్రాంతాల్లో చెట్లు కూడా విరిగిపోయాయి. కొంత మంది రైతులు ముందు చూపుగా పంట భీమా నమోదు చేసియున్న ఉద్యాన శాఖా అధికారులు ఆ రైతులకు ఏ మాత్రం సమాచారం ఇవ్వడం లేదు. ప్రభుత్వం చొరవ తీసుకుని మామిడి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రీమియం చెల్లింపు విషయం లో ఉద్యాన శాఖ అధికారులు కంపెనీ కి రైతులకు మధ్య వారధిగా ఉండి రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయని పక్షంలో రైతులు న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పదని మామిడి రైతులు వాపోతున్నారు.



## వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రధాని మోడీ ప్రాధాన్యత

- బీసీ కులగణనకు ఆమోదం తెలపడం చారిత్రాత్మకం - బీజేపీ సీనియర్ నాయకులు బర్నేపల్లె రవికుమార్ హర్షం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న నిర్ణయంపై బీజేపీ సీనియర్ నాయకులు బర్నేపల్లె రవికుమార్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ నిర్ణయంతో విపక్ష రాజకీయాలకు చెక్? పెట్టనున్నామన్నారు. ప్రజల శ్రేయస్సుపై ఏనాడు ఆలోచించకుండా కుల గణన పేరుతో ప్రతిపక్షాలు ఎప్పుడూ రాజకీయాలు మాత్రమే చేశాయని ఆరోపించారు. వెనుకబడిన వర్గాల సాధికారత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.బీజేపీ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నామని చెప్పారు.జనాభా లెక్కల్లో కులగణను చేర్చాలనే నిర్ణయం చారిత్రాత్మక మైనదని అభివర్ణించారు.అణగారిన వర్గాల పురోగతికి ప్రధాని మోదీ తీసుకున్న నిర్ణయం వెనుకబడిన వర్గాల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని స్పష్టం చేశారు.ఈ సాహసోపేతమైన మరియు పారదర్శకమైన చర్య సామాజిక న్యాయం,సమాచార విధాన రూపకల్పన,భారతదేశ సామాజిక నిర్మాణాన్ని బలోపేతం చేయడం వైపు ఒక ముఖ్య మైన అడుగును సూచిస్తుందని తెలిపారు.ఇది సాహసోపేతమైన చర్య తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి కులం యొక్క శాస్త్రీయంగా ఖచ్చితమైన కుల గణనను ఖచ్చితంగా నమోదు చేయడం వలన ఈ నిర్ణయం దేశ ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని,రిజర్వేషన్లను న్యాయంగా అమలు చేయడానికి మార్గం సుగమం అవుతుంది. రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా ఈ నిర్ణయానికి మద్దతు నివ్వాలని ఆయన అన్ని రాజకీయ పార్టీలు,కుల ఆధారిత సంస్థలు, మేధావులు మరియు విద్యావేత్తలకు విజ్ఞప్తి చేశారు.

## ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హౌస్‌అరెస్ట్ ప్రజాస్వామ్య విరుద్ధం

- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా ఆగ్రహం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా ఖండించారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పోలీసులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిని గృహ నిర్బంధంలో ఉంచడంపై మండిపడ్డారు.వై.యస్ షర్మిలను హౌస్ అరెస్ట్‌లో ఉంచి కనీసం పీసీసీ కార్యాలయానికి వెళ్లనివ్వకుండా చేయడాన్ని ఆక్షేపించారు.జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలను బయటకు వెళ్లకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనన్నారు.ఈ విషయంలో పోలీసుల వైఖరిని ఆయన తప్పుబట్టారు. దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర అధ్యక్షురాలిని హౌస్ అరెస్ట్ చేయడం అంటే రాజ్యాంగాన్ని కాలరాయడమేనని విమర్శించారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోవాలని హితవు పలికారు.వై.ఎస్ షర్మిల రెడ్డి ఉద్దండరాయుని పాలెంలో పర్యటనకు అనుమతి లేదంటూ షర్మిల ఇంటి వద్ద పోలీసులు మోహరించడం ఏమిటన్నారు.పోలీసుల వైఖరిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అమరావతి నూతన రాజధానిగా ప్రకటించిన సమయంలోను రాజధానికి వచ్చిన ప్రధాని శంకుస్థాపన చేశారని, తిరిగి అదే ప్రధాని అమరావతి పునర్నిర్మాణానికి రెండో పర్యాయం వస్తున్న సమయంలో ఆ ప్రాంతంలో పర్యటించకుండా ప్రభుత్వం పోలీసులుఇంటికేఆమెనుపరిమితంచేయడం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీని గౌరవించి వారి సలహాలను,సూచనలను స్వీకరించి సమర్ధవంతమైన సుపరిపాలన సాగిస్తే ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటారని సూచించారు.

## దాడిలో గాయపడ్డ వ్యక్తికి పరామర్శ



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం టీడీపీ సీనియర్ కార్యకర్త కృష్ణమూర్తి కుమారుడు గణేష్ పై గురువారం రాత్రి గంజాయికి అలవాటుపడ్డ కొంతమంది అల్లరి మూకలు విక్షణ రహితంగా కత్తులతో దాడి చేసి గాయపరిచారన్న విషయం తెలుసుకున్న తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్ర రెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని ప్రమర్శించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు. దాడికి పాల్పడిన అల్లరి మూకలు ఎంతటివారైనాచర్యలుతప్పుఅని హెచ్చరించారు.దాసరిపల్లి కల్పనా రెడ్డి వెంట టిడిపి నాయకులు గుత్తికొండ త్యాగరాజు, శ్రీనాథ్ రెడ్డి, బేరి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సేవలో ఆదరాభిమానాలు చూరగొన్న ఎం.భీమయ్య

– ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలకు సేవలందించడంపై హర్షం



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లి ఏపీఎస్ఆర్టీసీలో విశ్రాంత ఉద్యోగులకు తలలో నాలుకలా సేవలు అందిస్తూ అందరి ఆదరాభిమానాలు చూరగొన్నారు విశ్రాంత ఆర్టీసీ కండక్టర్ మరియు కంట్రోలర్ ఎం.భీమయ్య.పదవీ విరమణ చేసిన కూడా ప్రజా జీవితంలో సేవ చేయాలనే ఆశయంతో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ,వారి కుటుంబాలకు లాపాపేక్ష రహితంగా తమ వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ,ప్రశంసలు అందుకున్నారు.ఈ నేపథ్యంలో ఆయన స్నేహితుడు స్టోర్ రఘు ఆధ్వర్యంలో స్టోర్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మౌలాలితో పాటు విశ్రాంత ఉద్యోగులు,శ్రేయోభిలాషులతో కలిసి ఎం.భీమయ్యను శుక్రవారం స్థానిక మిషన్ కాంపౌండ్ నందు శాలువ,గజమాలతో ఘనంగా సన్మానించారు.ఉద్యోగంలో పదవీ విరమణ చేసిన అనంతరం ఇప్పటి వరకు 107 మంది విశ్రాంత ఉద్యోగుల కుటుంబాలకు వివిధ రకాల సేవలు అందించడంపై హర్షం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా పెన్షన్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం,మృతి చెందిన ఉద్యోగుల దహన సంస్కారాల కొరకు ఆర్థిక ప్రయోజనాలు అందేలా చూడడం,విశ్రాంత ఉద్యోగులకు ఆర్టీసీ బస్సు పాసులు ఇప్పించడంతో పాటు రెన్యువల్స్ చేయించడంలో సహకారం,విశ్రాంత ఉద్యోగులు వారి కుటుంబాలకు ప్రభుత్వము డిపార్ట్మెంట్ నుంచి అందే ప్రయోజనాలను ఇప్పించడం వంటి అనేక రకాల సేవలు అందించడంలో ఆయన చేస్తున్న కృషిని వారు అభినందించారు.ఈ సందర్భంగా స్టోర్ రఘుతో పాటు మౌలాలీలు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగిగా ప్రశాంతమైన జీవితానికి పరిమితం కాకుండా ప్రజాసేవకు పునరుంకితం కావడం గర్వించదగ్గ విషయమన్నారు.ఆయన చేస్తున్న సేవలను గుర్తించి సన్మానించే అవకాశం ఇవ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఆయన ఆశయాల స్ఫూర్తితో తమవంతు సహకారం కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిఏవి ప్రసాద్,ఖాజా పీర్,గౌరీ శంకర్,కే.ఎల్ అనంత శయనం, మనోహర్, అక్కులప్ప, మునిరాజా,చంద్రతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల హక్కులకై అవిరాళ కృషి

– 1931 జనగణన చేపట్టి నేటి వరకు బిసిలను మోసం చేస్తూనే ఉన్నారు

– కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగడుతాం – బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు,న్యాయవాది శ్రీహరి



**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తామని అనంతపురం జిల్లాకు చెందిన బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది శ్రీహరి అన్నారు. మదనపల్లి పర్యటనకు విచ్చేసిన శ్రీహరిని బిసి మరియు ప్రజా సంఘాలు సాదరంగా ఆహ్వానించి ఘనంగా సన్మానిం చారు.అలాగే ఆయన పర్యటనకు సంఘీభావం తెలిపి తాము సైతం ముందుకు అడుగులు వేస్తామని మద్దతు తెలిపారు. స్థానిక విశ్రాంత భవనంలో జరిగిన సమావేశానికి వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షులు పొదల నరసింహులు,బీసీ సంఘం నాయకులు కృష్ణమూర్తి,బహుజన హక్కుల సాధన సంఘం నాయకులు గంపల గంగరాజుతో పాటు పలువురు శ్రీహరిని శాలువ,గజ మాలతో ఘనంగా సన్మానిం చారు.అనంతరం జరిగిన సమావేశంలో శ్రీహరి మాట్లాడుతూ తమ మదనపల్లి పర్యటనలో పాల్గొని సంఘీభావం తెల పడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.1931 సంవ త్సరం నుంచి జనగణన చేపట్టిన నేటికీ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలను పాలక ప్రభు త్వాలు మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. ఇప్ప టికైనా బీసీల జన గణనను చేపట్ట డానికి కేంద్రం సుముఖత వ్యక్తం చేయడాన్ని స్వాగతి స్తున్నామని అయితే బీసీల వాటా ఎంతో తేల్చాలనిడిమాండ్చేశారు.దేశంలో జంతువు లకు లెక్కలు ఉన్నాయని బీసీ కులాల వారీగా నేటికీ లెక్కలు తేలలేదని ఆవేదన వ్యక్తం చేశారు.బిసిల జనగణన లెక్కలు తేలితే పదవులకు ఎసరు పడుతు ందనే ఏమార్చుతు న్నారన్నారు.ఈసారైనా బీసీల జనగణన జరిపి పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదిస్తే, ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రతి ఒక్కరు హర్షిస్తారని పేర్కొన్నారు. అంతే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామ న్నారు .బహు జనుల రాజ్యాధి కారం కోసం త్వరలోనే నూతన పార్టీని ఏర్పాటు చేసే ఆలోచనతో ప్రజా భిప్రాయాలు తీసుకోవడం జరుగుతోం దని స్పష్టం చేశారు. పొదల నరసింహులు మాట్లాడుతూ బీసీల జనాభా దామాషా ప్రకారం అవకాశాలు కల్పించడం తోపాటు వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు పోరాటం సాగిస్తామన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ బహుజనుల హక్కుల సాధన కోసం పోరాటాలను ఉధృతం చేస్తామని అందుకు బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు మద్దతు తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం గంపల గంగరాజు మాట్లాడుతూ బహుజనల హక్కుల సాధన కోసం బహుజన యువసేన వెంట ప్రజా సంఘాలతో కలిసి ముందుకు అడుగులు వేస్తామనిప్రకటించారు. కృష్ణమూర్తి మాట్లా డుతూ ఇప్పటివరకు బీసీలకు సరైన న్యాయం జరగలేదని,బహుజనులంతా ఏకాభిప్రా యం తో ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.లక్ష్మయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ జనగణన విషయంలో తమ చిత్తశుద్ధిని చాటుకుని పార్లమెంట్లో బిల్లు ఆమోదం పొందే విధంగా కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలోగౌరమ్మ, శ్రీదేవమ్మ, పార్వతమ్మ,వీరయ్య,ఈశ్వర, మహేష్, రమణ ,నటరాజతోపాటు పలువురు పాల్గొన్నారు.

# స్వర్గీయ వైఎస్సార్ వీరాభిమాని పులి శ్రీనివాసులు రెడ్డి మృతి దురదృష్టకరం

– వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వీరాభిమాని,ఇంటి ముందే దివంగత నేత విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్న పులి శ్రీనివాసులు రెడ్డి మృతి బాధకరమని మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలు ఆవేదన వ్యక్తం చేశారు.మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె మండలం,రెడ్డివారిపల్లి పంచాయతీ సోమానిపల్లికి చెందిన పులి శ్రీనివాసులు రెడ్డి శుక్రవారం ఉదయం మృతి చెందారు.శ్రీనివాసులు రెడ్డి మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్,దేశాయ్ తిప్పారెడ్డి లు వేరువేరుగా సోమానిపల్లికు వెళ్ళి పార్థివ దేహానికి నివాళుర్పించి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు.అనంతరం నిస్సార్ అహమ్మద్,డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలు మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మీద వున్న అభిమానంతో ఇంటి ముందే 12 అడుగుల విగ్రహాన్ని



2015లోనే ఏర్పాటు చేసుకున్న పులి శ్రీనివాసులు రెడ్డి మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.ఆయన పార్టీకి అందించినసేవలనుస్మరించుకున్నారు.వారికుటుంబానికి పార్టీ సహకా రం ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్.ఐ.రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి,సర్పంచ్రఘునాథ్రెడ్డి,వైస్ఎంపిపి మల్లికార్జున,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,సాదిక్,చరణ్,యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో, టిప్పర్ ఢీ

మహిళ మృతి, ఆటో డ్రైవర్కు తీవ్ర గాయాలు



**రాజంపేట క్రైమ్, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రాజంపేట పట్టణ శివారులోని అశోక్ గార్డెన్ వద్ద శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది .ఆటో, టిప్పర్ ఢీకొన్న ఘటనలో మహిళ అక్కడికక్కడే మృతి చెందగా ఆటో డ్రైవర్ తీవ్ర గాయాల పాలయ్యాడు. చిట్వేలి మండలం, నాగవరం గ్రామపంచాయతీ, దేవరాయపల్లి కు చెందిన అనిత ఓబులవారిపల్లె మండలం, పెద్ద ఓరంపాడు లోని తన తల్లిగారి గ్రామం బెస్తపల్లి నుంచి రాజంపేటలో డ్వాక్రా డబ్బులు చెల్లించేందుకు ముక్కావారి పల్లె కి చెందిన ఆటోలో రాజంపేటకు వస్తుండగా రాజంపేట పట్టణ శివారు లోని అయ్యప్ప స్వామి ఆలయం వద్ద గల అశోక్ గార్డెన్స్ వద్ద ఎదురుగా వస్తున్న టిప్పర్ ఢీ కొనడంతో ఆటో లోని ప్రయాణికురాలు మూరి అనిత (30) అక్కడికక్కడే మృతి చెందగా ఆటో డ్రైవర్ వి.ఆంజనేయులు (49) కు ఎడమ కాలు విరిగి తీవ్ర గాయాలపాలైనట్లు రూరల్ సీఐ కులాయప్ప తెలిపారు. మృతురాలికి 8 సంవత్సరాలు గల పాప ఉన్నట్లు మృతు రాలివ తల్లి తెలియజేసింది. మృతురాలి భర్త ఉపాధి నిమిత్తం కువైట్ లో ఉన్నాడు. ఘటన స్థలం వద్ద మృతురాలి బంధువుల రోధనల తో మిన్నంటాయి.స్థానికులు అందించిన సమాచారం మేరకు రూరల్ సీఐ కులా యప్పతో పాటు పోలీసులు సంఘటనా స్థలానికిచేరుకొని108వాహనంలో రాజం పేట ఏరియా ఆసుపత్రి కి తరలించారు. క్షతగాత్రుడు ఆంజనేయులును మెరుగైన వైద్యం కోసం తిరుపతికి రెఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా.. అశోక్ గార్డెన్స్ మరియు అయ్యప్ప స్వామి ఆలయం సమీపంలో తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఆ రెండు ప్రదేశాలను డేంజర్ జోన్లుగా గుర్తించి భద్రతా సూచికలు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# బాలికల అభివృద్ధి సంక్షేమానికే కిసోర్ బాలికల వికాసం

**రామాపురం మేజర్న్యూస్:** కిసోర్ బాలికల వికాసంతోనే బాలికల సంక్షేమం అభివృద్ధి సాధ్యమని ఐసిడిఎస్ రామాపురం సెక్టర్ సూపర్వైజర్ హుస్సే నమ్మన్నారు మండలం లోని సరస్వతి వల్లి గ్రామంలో శుక్రవారం కిషోర్ బాలికల వికాసం కార్యక్రమాన్ని నిర్వ హించారు ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ప్రస్తుత సమాజంలో సమాజంలో కిషోర్ బాలికల సంక్షేమం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కిషోర్బాలికవికాసంకార్యక్రమాన్ని చేపట్టిం దన్నారు 12 నుండి18 లోపు బాలికలు తమలక్ష్యాలను ఏర్పరచుకొని ముందుసా గాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కిషోర్ బాలికలవికాసప్రోగ్రాంను ప్రారంభిం చింది అన్నారు కిషోర్ బాలికల అవగాహన కోసం గ్రామంలో ర్యాలీ నిర్వహించి కిషోర్ బాలికల వికాసం లక్ష్యాలను ఉద్దేశాన్ని బాలికలకు వివరించడం జరిగిందన్నారు బాల్య వివాహాలనిర్మూలన ఈ వయసులో బాలికలు చదువుపై దృష్టి సారించి తమ భవిష్యత్తు లక్ష్యాలను సాధించుకోవడంపై దృష్టి సారించాలని భవిష్యత్తు ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా ఉండాలని ప్రణాళికలు వేసుకొని ముందు సాగాలన్నారు సెక్టర్ పరిధిలోని నల్లగుట్టపల్లి హసనాపురం గ్రామ సచివాలయాల పరిధిలో కార్యక్ర మంలో నిర్వహించినట్లుఆమెతెలిపారు ఈ కార్యక్ర మంలోఅంగన్వాడిటీచర్లువిజయలక్ష్మి రహ జాన్ ఝాన్సీ సచివాలయ మహిళా పోలీస్ మౌనిక ఏఎన్ఎం హైమావతి ఆశ వర్కర్ కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు.



# ఆ కార్యాలయంలోప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం

## కార్పొరేషన్ లోన్లు కోసం దరఖాస్తు చేసినఆదాయం కుల ద్రువీకరణ పత్రాల ఆలస్యం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రజా సమస్యల పరిష్కారానికి అక్కడ కార్యాలయం లో పనిచేసే సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి ముఖ్యంగా ఎస్సీ కార్పొరేషన్ లో లోన్లు అప్లై చేసుకోవాలని చాలామంది వ్యక్తులు సర్టిఫికెట్ల కోసం అప్లై చేసుకున్నప్పటికీ కూడా అవి సకాలంలో పూర్తికాక వారు ఆఫీసు పరిసరాలు చుట్టూ తిరుగుతూ చాలా ఇబ్బంది పడుతున్నారు ప్రభుత్వ ఆదేశాలను పాటించడంలో ఇక్కడ అధికారులు చొరవ చూపడం లేదు అని ప్రజలు చర్చించుకుంటున్నారు ఏ సమస్య పరిష్కారం కావాలన్నా ఆఫీసులో చుట్టూ తిరగాల్సిందే ముఖ్యంగా కంప్యూటర్ సెక్షన్లో పనులు ఆలస్యం అవుతున్నాయని అసలు సమాధానం కూడా అక్కడ వెళుతున్నప్పుడు అక్కడ పనిచేసే అధికారి సరిగా తెలియజేయడని ప్రజలు చర్చించుకుంటున్నారు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఆదేశాలు జారీ చేస్తూ ఉన్నప్పటికీ కూడా అసలు ఈ కార్యాలయ పరిసరాలే అపరిశుభ్రంగా ఉన్నప్పటికీ కార్యాలయ సిబ్బంది పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నఆలోచన కూడా చేయక పోవడం బాధాకరం అలాగే కొన్ని గ్రామపంచాయతీలలోఎండియు వాహనాల ద్వారా బియ్యం పంపిణీజరగడంలేదుదాదాపు రెండు సంవత్సరాల ప్రజలు ఇబ్బంది పడుతూ ఉన్నప్పటికీ సమస్యను పరిష్కరించలేకపోవడం కచ్చితంగా అధికారులు లోపంగానే కనిపిస్తుంది చిట్వేలి మండలంలో ఈ కార్యాలయ పరిస్థితి విచిత్రంగా ఉంటుంది ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులను ప్రభుత్వం నియమించింది కంప్యూటర్ సెక్షన్లో పైసలిస్తే ఫైల్ మీద తాసిల్దార్ సంతకం కూడా అవసరం లేకుండానే కొన్ని గంటలలోనే అక్కడ పని అయిపోతుంది అన్న రీతిలో అక్కడ సిబ్బంది ఉన్నారని తమకు సమస్యలు పరిష్కారం కావడం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు కాకి శ్రీనివాసులు ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఇన్కమ్ సర్టిఫికెట్ కు అప్లై చేసుకోగా గత మూడు రోజుల నుంచి అతను తిరుగుతున్నప్పటికీ అనేక కారణాలు చెబుతూ అతని సమస్యను పరిష్కరించడం లేదు ఇన్కమ్ సర్టిఫికెట్ అప్లికేషన్ నెంబర్ ఐసి 25043 00 50837 అధికారులను అడగగా నీ అప్లికేషన్ కు వారం రోజులు టైం ఉంది ఈ లోపల మేము ఎప్పుడైనా చేయొచ్చు అన్న రీతిలో సమాధానం ఇస్తున్నారని అతను తీవ్ర ఆవేదన ఆందోళన వ్యక్తం చేశాడు తక్షణమే ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని ప్రజల సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాన్ని అందుబాటులోకి తెస్తారని ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాడు

# పేద ప్రజల కొరకు ఉచిత వైద్య శిబిరం

– దాసరిపల్లి కల్పనా రెడ్డి



**బి. కొత్తకోట, మేజర్‌న్యూస్ :** బి కొత్తకోట మండలం గట్టు గ్రామంలో టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు అంజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరములో తంబళపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి సతీమణి దాసరిపల్లి కల్పనా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కల్పనా రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్య దృష్టితో ఉచిత వైద్య శిబిరమున ఏర్పాటు చేయడం ప్రజాసేవగా భావించవచ్చని ప్రతి ఒక్కరూ వేసవికాలంలో ఆరోగ్య రిత్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,మన పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని అనారోగ్యానికి గురవకుండా సకాలంలో తగిన చర్యలు తీసుకొని ఉండాలని పేర్కొన్నారు. అలాగే ప్రజల కొరకు ఉచిత వైద్య శిబిరమును ఏర్పాటు చేసిన సిబ్బందికి మరియు వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, దాదం లోకనాథ్ రెడ్డి , ఆంజనేయులు, మాజీ సర్పంచ్ మస్తాన్ రెడ్డి, గంజి మోహన,విశ్వనాథ్ రెడ్డి, గట్టు కుమార్, రెడ్డప్ప, నరసింహారెడ్డి, శంకర, మోహన్ రెడ్డి, మరియు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనా ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయండి

– ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు ఆహ్వానం – ఒకేషనల్ సమ్మర్ క్యాంపును ప్రారంభించిన జునైద్ అక్బరీ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఈనెల 7వ తేది సోమవారం నుండి మదనపల్లి పట్టణం శ్రీ ప్రసన్న వెంకట రమణ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మదనపల్లి శాసనసభ్యులు ఏం షాజహాన్ బాషాకు వేదమంత్రాలతో ఆహ్వానం పలుకుతూ ఆలయ కమిటీ మరియు ఆలయ అర్చకులు ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే ఎం. హాజహాన్ బాషాకు అందజేశారు. అలాగే తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు ఆహ్వానితులేని తెలియజేశారు. ప్రతి ఏటా అనవాయితీగా జరిగే వేడుకలకు ఎమ్మెల్యే హాజరై స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపాకటాక్షానికి పాత్రులుకావాలనికోరారు.దీనిపైఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి హాజరవుతామని పేర్కొన్నారు. అదేవిధంగా మదనపల్లి జెసిఎం చర్చి నందు బాలబాలికలకు ఒకేషనల్ సమ్మర్ క్యాంపును క్రైస్తవ మతపెద్దల ఆధ్వర్యంలో తెలుగుదేశం యువ నాయకులు జూనైద్ అక్బరి ప్రారంభించారు. సమ్మర్ క్యాంపుని సందర్శించి పిల్లలతో ముచ్చటించారు.ఈ సందర్భంగా జునైద్ అక్బరి మాట్లాడుతూ వేసవిలో పిల్లలకు ఒకేషనల్ సమ్మర్ క్యాంపుని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూపిల్లలబాల్యంలోవారికివిద్యాబుద్ధులు నేర్పించడానికిఎంతోదోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమంలోపార్టీనాయకులు,మత పెద్దలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదు

– గణేష్ మీద దాడి చేసిన వదిలే ప్రసక్తే లేదు

– తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆగ్రహం



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.తంబళ్లపల్లి నియోజకవర్గంలో టిడిపి సీనియర్ కార్యకర్త ఎర్రసానివారిపల్లెకు చెందిన కృష్ణమూర్తి కుమారుడు గణేష్ మీద గురువారం సాయంత్రం వైకాపాకు చెందిన వారు విచక్షణారహితంగా దాడి చేయడంతో తీవ్రగాయాలతో మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గణేష్ మీద దాడి చేసిన వారిని ఎట్టి పరిస్థితులలోనూ వదిలే ప్రసక్తి లేదన్నారు.గణేష్,వారి కుటుంబానికి పార్టీ తప్పకుండా అండగా ఉంటుందని తెలిపారు.అధికారం పోయిన వైకాపా నాయకుల అరాచకాలు తగ్గలేదన్నారు.ఇది కూటమి ప్రభుత్వమని దాడులు, దౌర్జన్యాలు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగు యువత జనరల్ సెక్రటరీ షేక్ ఆయుబ్ బాషా,తంబళ్లపల్లె తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి,పార్లమెంట్ పార్టీ కార్యదర్శి పూస మోహన్ రెడ్డి,తెలుగు యువత నాయకులు మహబూబ్ ఖాన్,బాలకృష్ణా రెడ్డి మరియు మోడెం శివ కుమార్ పాల్గొన్నారు.

# కిశోరి వికాసం వేసవి శిబిరం ప్రారంభం



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాచిట్వేలి మండలంస్థానిక ఐసీడీఎస్ కార్యాలయం చిట్వేల్ ఆధ్వర్యంలో కిశోరి వికాసం వేసవి సెలవుల ప్రత్యేక శిబిరం మే 2 వ తేదీ నుండి జూన్ 10 వ తేదీ వరకు 12 సెషన్స్ గా నిర్వహించబడును. శిబిరంలో భాగంగా మొదటిరోజు బాలికలకు పరిచయాలు, లక్ష్యాల నిర్ధారణపై ఆసక్తికరమైన ఆక్టివి టీలను నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ, "బాలికలలో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, మరియు భవిష్యత్తులక్ష్యాలపైస్పష్టత కలిగించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యమని" తెలిపారు.ఈకార్యక్రమంలో సూపర్వైజర్ వసుంధరమ్మ, జి ఎం ఎస్ కెఅమరావతి, ఏఎన్ఎం పద్మావతి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు స్థానిక కిశోరి బాలికలు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తన సంపూర్ణ సహకారం

– మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ వెల్లడి



**నిమ్మనపల్లె,మేజర్‌న్యూస్ :** ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. నిమ్మనపల్లె మండలం,ముష్టూరు అక్సా మసీదులో స్థానిక మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్దానిక ముస్లింలతో కలిసి ప్రార్థనలు నిర్వ హించడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వైసిపి నాయకులు,స్థానికులతో సమావేశమై యోగక్షేమాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలసంక్షేమానికిమాజీముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్‌రెడ్డిఅనేకపథకాలనుప్రవేశపెట్టా రని గుర్తు చేశారు. ముస్లింల శ్రేయస్సు కోసం వైఎస్ఆర్సిపి కట్టుబడి పని చేస్తాం దన్నారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు అం జాద్, ముబారక్,మస్తాన్,ఖాదర్‌బాషా,నూర్‌మొహిద్దీన్, యూనస్, అబిద్,తాజ్,జహీర్,నాసిర్,జలీల్‌సాబ్, ప్యారు సాబ్,గఫార్ సాబ్,హబీబ్,సాదిక్,యాసిన్,జాబీమసీదుకమిటీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

**18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.**

**నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.**

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్**

**8897594213, 9515583664**